

Asi పురుషోత్తం మృతదేహానికి నివాళులర్పించిన ప్రసాదబాబు


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 01 జూన్ 2025


## ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

**చిన్నమండెం మే 31 ప్రభాతవార్త:**

ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఏ ఒక్కరు సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుగారి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఉన్న వివిధ శాఖల అధికారులు పేదల సమస్యలను సీరియస్ గా తీసుకొని వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించి అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం





**రాజంపేట అర్బన్, మే31 ప్రభాతవార్త**

ప్రతినిత్యం యోగ సాధన వల్ల సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. యోగాంధ్ర 2025 జిల్లాస్థాయి కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రముఖ పర్యాటక కేంద్రమైన శ్రీ సౌమ్యనాథ ఆలయం వద్ద జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధ్వర్యంలో వేయి మందితో అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు నందలూరు సౌమ్యనాథ ఆలయంలోని విశాల ప్రాంగణంలో వెయ్యి మందితో కలిసి యోగా ఆసనాలు వేయడం జరిగిందన్నారు. యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకుంటే శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా ఎంతో పరిణితి చెందేలా ఉన్నతమైన జీవితం వైపు అడుగులు వేసే విధంగా మనకు ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఇక్కడ వేసిన ఆసనాలను మరొక నెల రోజులపాటు అభ్యాసం చేస్తూ దానిని నిత్యజీవితంలో భాగంగా మలచుకోవాలని పిలుపునిచ్చారు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరి ఆరోగ్య ఆంధ్ర సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఉదయం ఆరున్నర గంటలకు ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. రాజంపేట హైదర్ నగర్ కు చెందిన న్యాయ శాస్త్రం రెండో సంవత్సరం చదువుతున్న ఆర్ ఏ ఈ మహిధ్య(20) వేసిన యోగాసనాలు అందరిని అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డీఎఫ్ఓ జగన్నాథ్ సింగ్, సబ్ డిఎఫ్ఓ సుబ్బరాజు, జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, డిఆర్డిఓ, డ్వామా పీడీలు వెంకటరత్నం, జిల్లా ఎక్సైజ్ అధికారి మధుసూదన్, పిఆర్, ఆర్అండ్బి, విద్యుత్ శాఖ ఎస్ఈలు దయాకర్ రెడ్డి, సహదేవరెడ్డి, శ్రీనివాస రెడ్డి, డిఎంహెచ్ఓ ఉషశ్రీ, డీఎస్డిఓ గౌస్ భాషా, పశుసంవర్ధక శాఖ అధికారి మరియు మండల స్పెషల్ అధికారి గుణశేఖర్ పిళ్ళై, తహసిల్దార్ పుల్లారెడ్డి, ఈవోపీఆర్డి సునీల్ కుమార్, ఎంపీడీవో, మండల అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కు చాతి నొప్పి

### ఆసుపత్రికి తరలించిన జైలు అధికారులు

**పులివెందుల,మే31, ప్రభాత వార్త:**

పులివెందుల పట్టణంలో మహా నాడు సందర్భంగా పట్టణంలోని సర్కిల్ వద్ద తోరణాలు జెండాలు తొలగించి నేలకేసి తొక్కి టీడీపీ నాయకులపైన దాడి చేసిన సంఘటనలో టీడీపీ నాయకులు చేసిన పిర్యాదు మేరకు 15 మంది వైసీపీ నాయకులపై కేసు నమోదు కాగా అందులో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ సహా 13 మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్ కి పంపిన విషయం అందరికీ తెలిసిందే.అయితే శనివారం ఉదయం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌కు చాతి నొప్పి రావడంతో జైలు అధికారులు కడప జిల్లా కేంద్రంలోనీ రిమ్స్ కు తరలించారు. రిమ్స్ నందు వరప్రసాద్ ను వైద్యులు ఐసీయూ లో ఉంచి చికిత్స అందిస్తున్నారు.



రిమ్స్ లో చికిత్స పొందుతున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

## కోవిడ్19 పై జిల్లా ప్రజలు ఆందోళన పడవద్దు

### నాగేంద్రకు ఆర్టిపిసిఆర్ టెస్ట్ తర్వాతే కోవిడ్19 ను నిర్ధారించగలము

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉషశ్రీ



మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి


**మదనపల్లి మే 31 ప్రభాతవార్త**

కోవిడ్19 పై జిల్లా ప్రజలు ఆందోళన పడవద్దని, దానిని ఎదుర్కోవడానికి అన్ని రకాలుగా సంసిద్ధంగా ఉన్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉషశ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మదనపల్లి పట్టణానికి చెందిన నాగేంద్ర(27) కు కోవిడ్ పాజిటివ్గా తేలిందని చెబుతూ వాట్సాప్లో సర్కులేట్ అవుతున్న ఒక మెసేజ్ పై స్పందించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉషశ్రీ, నాగేంద్రకు ఆర్టిపిసిఆర్ టెస్టింగ్ తరువాతే కోవిడ్19 ను నిర్ధారణ చేయగలుగుతామన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ నాగేంద్ర తనకు జ్వరం కారణంగా ఎర్నాకులంలోని ప్రభుత్వ వైద్య ఆసుపత్రిలో టైఫాయిడ్ డెంగ్యూ కోవిడ్ మలేరియా టెస్టులు చేయించుకోగా వైద్యులు కోవిడ్ 19 లక్షణాలు ఏవి లేవని నిర్ధారించారు. కానీ జ్వరం ఉండడంతో ఆయన హోం క్వారంటైన్ చేసుకోవాలని ఎర్నాకులం ఆసుపత్రి వైద్యులు సూచించారని పేర్కొన్నారు. అనంతరం నాగేంద్ర చెల్లెలు నాగేంద్ర రిపోర్టులతో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించగానాగేంద్రను ఆర్టిపిసిఆర్ టెస్ట్ కొరకు ఆసుపత్రికి తీసుకురావాలని, ఆర్టిపిసిఆర్ టెస్ట్ తర్వాత మాత్రమే కోవిడ్ 19ను నిర్ధారించగలమని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సూచించారని పేర్కొన్నారు. ఒకవేళ ఆర్టిపిసిఆర్ టెస్టులో పాజిటివ్గా వస్తే మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోనే కారంటైన్ చేయిస్తామని వైద్యులు తెలిపారని పేర్కొన్నారు. అయితే శనివారం సాయంత్రం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నాగేంద్ర తో మాట్లాడగా... తిరుపతి స్విమ్స్ ఆసుపత్రికి వెళుతున్నానని, ఆర్టిపిసిఆర్ టెస్టు ద్వారా కోవిడ్ నిర్ధారణ అయితే సిమ్స్ లోనే క్వారంటైన్ చేయించుకుంటానని అధికారులకు తెలియజేశారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. నాగేంద్ర తన ఇంటికి రానప్పటికీ మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన వైద్యులు నాగేంద్ర ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల వివరాలను తీసుకొని కోవిడ్ ప్రోటోకాల్ ని సూచించి, తగిన చర్యలు చేపట్టినట్లుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో చమర్తి..

**సుండుపల్లి, మే 31, ప్రభాతవార్త:**

మండల పరిధిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారము ఉదయం మహానాడు సభ విజయవంతమైన సందర్భంగా రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షుడు జగన్మోహన్ రాజుకి మండల అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి శాలువా కప్పి సన్మానించడం జరిగింది . సుండుపల్లి మండలం నుంచి కడప మహానాడు సభకు అనేకమంది ప్రజలను తీసుకు వెళ్లినందుకు గాను మండల అధ్యక్షుడు కళ్లే రెడ్డప్ప ను సన్మానించడం జరిగింది. తదనంతరం మండల పరిధిలో పర్యటిస్తూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మన రాష్ట్రం ఎంతో అప్పుల్లో ఉన్న పేదవారికి నెల నెల ఒకటవ తారీకు అందాల్సిన పింఛన్లు ఒకరోజు ముందే ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న అవ్వలకు, తాతలకు, అక్కచెల్లెళ్లకు, అన్న తమ్ముళ్లకు, నిరుపేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఉదయం 7 గంటల నుండి వారికి అందించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మరియు టిడిపి ముఖ్య నాయకులు తెలుగు తమ్ముళ్ల కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.



# ఎడిఫై ఇంటర్నేషనల్ స్కూల్ను ప్రారంభించిన మంత్రి





**ప్రొద్దుటూరు మే 31 ప్రభాతవార్త**

మండల పరిధిలలోని కామనూరు సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎడిఫై ఇంటర్ నేషనల్స్కూల్ను శనివారం రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తో కలిసి ప్రారంభించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఎడి ఫై పాఠశాలను ఏర్పాటు చేసి విద్యాబోధన చేయడం అబినందనీయమనని పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ వై.అమర్నాథరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి నాణ్యమైన విద్యను అందించేందుకు ఎడిఫై వారితో ఒప్పందం చేసుకుని 10 ఎకరాల విస్తీర్ణంలో పాఠశాలలో ఉన్నత ప్రమాణాలతో ఏసీ క్యాంపస్లో సీబీఎస్ఈ సిలబస్ బోధన చేస్తున్నామన్నారు. పెద్దపెద్ద నగరాల్లో లభించే అత్యుత్తమ విద్యను పట్టణంలో తక్కువ ఫీజుతో అందిస్తున్నామని, దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తారన్నారు. రాయలసీమలోనే మొదటగా రోబోటిక్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, డాన్సూం, మ్యూజిక్రూం, క్రికెట్, సెటిల్, బ్యాడ్మింటన్, చెస్, క్యారమ్స్, సంగీతం రూంలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. నాణ్యమైన విధ్యను విద్యార్థులకు అందించడమే లక్ష్యంగా పాఠశాలను ఏర్పాటు చేశామన్నారు. ఎడిఫై పాఠశాలల డైరెక్టర్ ఏ.కె.అగర్వాల్ మాట్లాడుతూ ప్రొద్దుటూరులో ఎడిఫై ఇంటర్నేషనల్ స్కూల్లో ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, యాజమాన్యం గురేదేవ్ రామిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, టీడీపీ జమ్మలమడుగు ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి, సమావేశంలో ప్రధానో పాధ్యాయుడు కిరణ్, పురప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ గ్రామంగా తీర్చిదిద్దుతాం

### - ఎస్.ఉప్పలపాడు గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**జమ్మలమడుగు, మే 31, ప్రభాతవార్త:**

ఎస్.ఉప్పలపాడు ఆదర్శ గ్రామాన్ని అత్యుత్తమ గ్రామంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. శనివారం జమ్మలమడుగు మండలంలోని ఎస్.ఉప్పలపాడు ఆదర్శ గ్రామాన్ని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఎస్.ఉప్పలపాడు గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో సహకారం అందించిన గ్రామస్థులను ఈ సందర్భంగా అభినందించారు. రాబోవు కాలంలో వమీ గ్రామాన్ని ఏపీలోనే కాకుండా భారతదేశంలో అత్యుత్తమ ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ గ్రామాన్ని మనోహర్‌రెడ్డి దత్తత తీసుకొని అభివృద్ధి చేసినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. గ్రామస్థుల ముఖంలో అభివృద్ధిని సాధించాం అన్న ఆనందం కనిపిస్తోందన్నారు. గ్రామంలో మౌళిక సదుపాయాలన్నీ బాగున్నాయన్నారు. గ్రామంలో ప్రతి ఇంటి నుంచి డిగ్రీ వరకు చదువుకోవాలని కోరారు. కుల మత బేద స్త్రీ పురుష బేదాలు లేకుండా సమాజంలో ప్రతి ఒక్కరూ అభివృద్ధి సాధించినప్పుడే ఆదర్శ ప్రాయంగా నిలుస్తారన్నారు. గ్రామంలో వంద శాతం అక్షరాస్యత సాధిస్తామని తీర్మానం చేయాలన్నారు. గ్రామంలో సంతకం రాని వారు ఎవరూ ఉండకూడదన్నారు. సీఎం నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ప్రతి నిరుపేద అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో పీ-4 విధానాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. మనం సమాజం ద్వారా అభివీద్ధి చెందుతున్నామని ప్రతి ఒక్కరూ తిరిగి సమాజానికి ఎంతో కొంత సేవలు అందించాలన్నారు.

మీ గ్రామంలో ఉన్న పేదలను కనీస స్థాయికి తీసుకురావాలన్నారు. బాగా అభివృద్ధి చెందిన రైతులు ఇతర రైతులకు మెలకువలు నేర్పించి సహకారం అందించి వారి అభివృద్ధికి కూడా కృషి చేయాలన్నారు.

అలాగే గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని గ్రామస్థులకు తెలిపారు. అలాగే ఆర్డీవో ఆధ్వర్యంలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. ముందుగా ఎస్.ఉప్పలపాడు ఆదర్శ గ్రామం జ్ఞాన ఎపార్వతి విద్యానికేతన్ పాఠశాలను సందర్శించి పిల్లల చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలినడకన గ్రామంలో తిరుగుతూ గ్రామ ప్రజలతో మమేకమై పింఛన్లు సమయానికి అందుతున్నాయా గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, డ్వామా పీడీ ఆదిశేషారెడ్డి, డీఆర్డీఏ ఇన్‌ఛార్జి పీడీ రాజ్యలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారిని రాజ్యలక్ష్మి, జిల్లా పర్యాటక శాఖ ఇన్‌ఛార్జి అధికారి సురేష్, సర్పంచ్ అక్కల దేవి, గ్రామ పెద్దలు, మనోహర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఓబులరెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల్లోకి చేరని జగనన్న చేసిన అభివృద్ధి

**పులివెందుల,మే31,ప్రభాత వార్త:**

గత ఐదేళ్లలో వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి పనులు చేశాడని కానీ జగనన్న చేసిన మంచి ప్రజల్లోకి చేరలేదని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మా వైకాపా పార్టీ అంతా కూడా విఫలం చెందడం జరిగిందని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని వైసిపి నాయకురాలు శ్యామల అన్నారు. గత ఐదు సంవత్సరాలలో వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వైకాపా అధిష్టానం చేసిన అభివృద్ధి పనులను సందర్శించడం వాటిని ప్రజలకు వివరించడం అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా శనివారం పులివెందుల పట్టణంలో వైసీపీ నాయకురాలు శ్యామల పర్యటించి వైయస్సార్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, అహోబిలా పురం ఉన్నత పాఠశాల, లేక్ వ్యూ తదితర అభివృద్ధి పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైయస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు ప్రతి ఆటకు సంబంధించి మౌలిక సదుపాయాలు ఉండడం అంతేకాకుండా వసతి కూడా ఉండడం ఎంతో ముందు చూపుతో జగనన్న చేసిన గొప్ప పని అని అన్నారు. పులివెందుల ప్రాంతంలో మరియు వైయస్సార్ జిల్లాలో యువకులకు క్రీడల్లో రాణించేందుకు ప్రధానంగా ఉపయోగపడుతుందన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం అయిన వెంటనే పులివెందులలో 28 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మొదటి అభివృద్ధి పనులు



అన్నారు. పేద విద్యార్థులకు కార్పొరేట్ మాదిరిగా మౌలిక వసతులు కల్పిస్తూ నాడు నేడు కింద నూతన భవనాలు నిర్మించడం జగనన్న విద్యార్థులకు ఇచ్చిన వరం అన్నారు. విద్యార్థులు మైదానంలోకి వెళ్లడానికి రోడ్డు దాటుటకు ఇబ్బంది లేకుండా బ్రిడ్జి కట్టడం గొప్ప విషయం అన్నారు. జగనన్న పాలనలో ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్ల లేక పోయామని ఈ నాలుగు సంవత్సరాల కాలంలో గత ఐదేళ్లలో జరిగిన ప్రతి యొక్క మంచి పనిని ప్రజల్లోకి తీసుకెళతాం అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ భార్గవి, పద్మావతి, వేంపల్లి భారతి, పద్మనాభ రెడ్డి తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చౌక దుకాణాలు దగ్గరనే రేషన్ సరుకులు



**సుండుపల్లె, మే 31, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో తాసిల్దార్ ద్రైవాదీ నం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ డోర్ డెలివరీ వాహనాలను రద్దు చేసిన కారణంగా చౌక దుకాణాల డీలర్లు అందరూ రేషన్ షాపులోనే రేషన్ ఉదయం 8 గం"నుండి 12 గం"వరకు సాయంత్రం 4 గం"నుండి 8 గ"వరకు సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సరుకులు పంపిణీ చేయాలని తెలిపారు. ప్రతి ఒక్క డీలర్ తమ చౌక దుకాణాలలో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే సరుకులు పంపకం చేయాలని సూచించారు. చౌక దుకాణాలలో బినామీలు లేకుండా డీలర్లు మాత్రమే పంపిణీ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ అస్లాం భాష, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు నాయక్, చౌక దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.

## జ్యేష్ఠ మాసములో శ్రీ వారికి విశేష పూజలు

**బద్వేల్ అర్బన్, మే 31, ప్రభాతవార్త**



శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయ అంజనేయ స్వామి దేవాలయంలో శనివారం వీరేశా చార్యులు ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామికి పంచామృత అభిషేకం, కుంకుమ అర్చన పలు రకాల విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ప్రత్యేక అభిషేక దాతలుగా శెట్టి వీరాంజనేయ్యులు, సతీమణి రాజేశ్వరి, నూక శ్రీనివాసులు, సతీమణి విజయ లక్ష్మి పబ్బతి చంద్ర శేఖర్ సతీమణి వసంత లక్ష్మీ, మునక్కాయ పుల్లయ్య సతీమణి కృష్ణమ్మ, మిద్దెట్టుగరము సుబ్బయ్య యాదవ్ సతీమణి తిరుపతమ్మ కుటుంబ సభ్యులతో పాటు ప్రత్యేక ఉభయ దాతలుగా అక్షంతల నారాయణ సతీమణి విజయ లక్ష్మి, వెంకట సురేష్ సతీమణి అనూష కుటుంబ సభ్యులు స్వామి వారికి విశేష పూజ లు నిర్వహించారు వీరికి ఆలయ నిర్వహకులు, అలయ మేనేజర్ తీర్థప్రసాదాలు అందించారు.



# ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి

**వేంపల్లె :మే:31:(ప్రభాత వార్త)**

ప్రజా వ్యతిరేక పాలనను ప్రజల్లోకి తీసుకొని పోవాలంటే జగనన్న మిషన్ సోషల్ మీడియా ద్వారా పబ్లిసిటి చేయాలని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక మధురెడ్డి కళ్యాణ మండపంలో జగనన్న మిషన్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ జగనన్న మిషన్ లోగో ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి, పూలా శ్రీనివాసులు రెడ్డిలు హజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధినేత జగనన్న ఎక్కడికి వెళ్లినా ప్రజాదరణ తగ్గలేదని చెప్పారు. అధికారం లేనప్పుడు చంద్రబాబు సమావేశం పెట్టితే జనాలు రాని పరిస్థితి ఉందని అ విషయాన్ని టిడిపి నేతలు గుర్తుచేసుకోవాలని చెప్పారు. టిడిపి పార్టీలో 27 సంవత్సరాలు పాటు పని చేసి నప్పుటికి గుర్తింపు లేదని చెప్పారు. జగన్ ఎక్కడికి వెళ్లినా జగన్ కోసం జనాలు ఎగపడుతున్నారని చెప్పారు. జగనన్న ఒక్క సారి ప్రజల్లోకి అడుగు పెట్టితే చంద్రబాబు గాలికి కొట్టుకొని పోతాడని చెప్పారు. కుట్రలతో, అద్దాలతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. సంపద సృష్టించి ప్రజలకు పచ్చుతానని చెప్పిన కూటమి సిఎం చంద్రబాబు సంపద ఎక్కడ కనపడలేదని చెప్పడం శోచనీయం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాపారాలు కూడ సరిగా లేవని చెప్పారు. కూటమి ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కూడ కల్పించడం లేదని ఆరోపించారు. జగనన్న పాలనలో రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేవారని చెప్పారు. జగన్ పై ఎంత బురద చల్లిన జనంలోకి జగన్ పోతే తండోపతండాలుగా జనాలు జగన్ కోసం తరలి వస్తున్నారని చెప్పారు. టిడిపి, బిజెపి, జనసేన పార్టీలకు ఈనాడు, ఆంధ్రజ్యోతి, ఎబిఎన్, టివి 5 లాంటి మీడియా, పత్రికాలు భజన




చేస్తున్నాయాని చెప్పారు. జగనన్న మిషన్ సోషల్ మీడియా ప్రతినిధులు ఎవరూ కూడ కేసులకు బయపడ వద్దని చెప్పారు. వైసీపీ పార్టీ జెండా మోసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక పెన్షన్ కూడ ఇవ్వలేదని చెప్పారు. సూపరక సిక్స్ పథకాలు ఎప్పుడు అమలు చేస్తారో కూడ అర్థం కావడం లేదని చెప్పారు. పులివెందులలో సైతం రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి అగౌర పరిచే విధంగా జెండాలు కట్టడం ఎంత వరకు సమంజసమని చెప్పారు. రెడ్ బుక్ చూసి బయపడి పోతున్నారని లోకేష్ చెప్పడం చూస్తుంటే అధికారం పోయిన తర్వాత టిడిపి కార్యకర్తలు పరిస్థితి ఏంటినీ ఆయన ప్రశ్నించారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసులు, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మునీర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరి, కొ ఆప్షన్ మెంబర్ పత్తి రాజేశ్వరి, ఆలూరు మాజీ మున్సిపల్ మాజీ వైచెర్మన్ శశికళ, జగనన్న మిషన్ ఫౌండర్ చిన్న సైదులు, జగనన్న మిషన్ డైరెక్టర్ రాఘవ రెడ్డి, విష్ణు, ఆదిత్య, మాజీ జడ్పీటీసీ బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి, వైసీపీ మహిళా అధ్యక్షురాలు వెంకటసుబ్బమ్మ, ఈశ్వరరెడ్డి, తుషార్ నాగిరెడ్డి, రోహన్ నాగిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి లతో పాటు పలువురు వైసీపీ నేతలు, జగనన్న సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ముగిసిన ఫ్రెండ్స్ సేవా సంఘం చలివేంద్రం.

**బద్వేల్ అర్బన్, మే 31, ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ముందు ఫ్రెండ్స్ సేవా సంఘం బద్వేలు వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం మార్చి 18వ తేదీ ప్రారంభించి ఈనాటితో ముగించడం జరిగింది. ప్రతిరోజు ఇక్కడ చల్లని మంచినీరు, చల్లని మజ్జిగ, సంగటి వితరణ కార్యక్రమాలు చేస్తూ పేదలకు పాదచారులకు, చిరు వ్యాపారస్తులకు, ప్రయాణికులకు, విద్యార్థినీ విద్యార్థులకు విశేష సేవలు అందించి, వాతావరణం చల్లబడడంతో చలివేంద్రాన్ని ముగించారు. ఫ్రెండ్స్ సేవా సంఘం అధ్యక్షులు లాయం యోగయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇన్నాళ్లు మేము చలివేంద్రం ఏర్పాటు చేసేందుకు బద్వేల్లో అందుబాటులో ఉన్న మిత్రులు, దూర ప్రాంతాలలో ఉద్యోగాల నిమిత్తము వారి వ్యాపార నిమిత్తమై ఉన్న మిత్రులు ఆర్థిక సహకారం ఇవ్వడంతో కార్యక్రమాలను దిగ్విజయంగా ముందుకు తీసుకెళుతున్నాం. వారందరికీ అభినందనలు అని తెలియజేశారు. ప్రధానంగా చలివేంద్రం నిర్వహణలో గంటా రాజశేఖర్ వారి శ్రీమతి భారతి కీలక పాత్ర పోషిం చారని ప్రశంసించారు. గంట రాజశేఖర్ ఒక్కరే 44 రోజులు సంగటి ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో సేవా సంఘం ప్రధాన కార్యదర్శి గంగసాని సాంబశివారెడ్డి, కోశాధికారి సముద్రాల శ్రీనివాసులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జెపి రవికుమార్, ఉపాధ్యక్షులు పఠాన్ అయూబ్ ఖాన్, సేవా సంఘం కార్యవర్గం గంటా రాజశేఖర్, అబ్దుల్ సత్తార్, ఊరిబిండి జయరాం రెడ్డి, టంగుటూరు సుబ్బారావు, అంబవరం జయరాం రెడ్డి ఓలేటి శంకరయ్య, ఏసి సుబ్బారెడ్డి, మధుళ్ళపల్లి చంద్రశేఖర్, బింగిమల్ల సుబ్రహ్మణ్యం, ఊట్ల రామ్మోహన్, పత్తి సురేష్, మోడెం బాలయ్య, రమేష్, కాదు కృష్ణయ్య, హోమియో మురళి, అల్తాఫ్ మొదలగు కమిటీ సభ్యులందరూ పాల్గొని పేదలకు అన్నదానం చేసి అందరూ అక్కడే భుజించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శేష వాహనంపై ఊరేగిన శ్రీనివాసులు

**బద్వేలు అర్బన్, మే 31 ప్రభాతవార్త**



పట్టణంలోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం లో రోహిస్తున్న ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాల లో భాగంగా రెండవ రోజైన శనివారం ఉదయం ఉదయం ద్వజారోహణం, కుంభ ప్రతి ష్ట. అగ్ని ప్రతిష్ట, నిత్య హోమం, ఉత్సవబలి, సాయంత్రం శేషవాహనం పై స్వామివారిని ఘనంగా ఊరేగించారు. ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పది వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొవ్వూరు వెంకటనారాయణ రెడ్డి, జొన్నలగడ్డ శ్రీధర్, గాజుల పల్లె సుభద్రమ్మ , వేముల సుజాత మల్లేశ్వరి పసుపులేటి సరస్వతి తదితరులు తో పాటు కార్య నిర్వహణ అధికారి రామలింగారెడ్డి దితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# అయ్యప్ప దీక్షతో పాటు సనాతన ధర్మం కోసం నడుం బిగించాలి





**బ్రహ్మంగారిమఠం మే 31 ప్రభాతవార్త**

అయ్యప్ప స్వామి దీక్షతోపాటు సనాతన ధర్మం కోసం కూడా నడుం బిగించాలని బ్రహ్మంగారిమఠంలో జరిగిన అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీ అచలానంద ఆశ్రమ పీఠాధిపతులు మరియు అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు రాజు దేశ్వాండే గురుస్వామి. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, కమిటీల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా శ్రీ విరజానంద స్వాముల వారు మాట్లాడుతూ ప్రతి హిందూ బంధువులు, అయ్యప్ప స్వామి దీక్షా పరులు అయ్యప్ప స్వామి దీక్షతో పాటు సనాతన ధర్మం మరియు హిందూ ధర్మాన్ని కాపాడుటకు నడుం బిగించి, ఇలాంటి సమావేశాలు జరుపుకుంటూ ప్రచారం చేయాలని ఆయన కోరారు. అలాగే అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి జాతీయ అధ్యక్షులు రాజు దేశ్వాండే గురుశ్వాములు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ప్రచార సమితి ద్వారా జరిగే ఏ కార్యక్రమాలు అయినా మొదటగా మన ఇంటినుండే మొదలు కావాలని, ప్రతి హిందువు కూడా గోసంరక్షణ ముందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఏర్పాటు చేసి నేటికి 40 సంవత్సరాల అయిందని ఆయన గుర్తు చేశారు. అయ్యప్ప ప్రచార సమితి ఏర్పాటు చేసినప్పుడు కేవలం ముగ్గురు స్వాములతో మొదలై ఈ రోజు కొన్ని వేలమంది కమిటీలుగా ఏర్పాటు కావడం చాల ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశానికి బ్రహ్మంగారిమఠం అయ్యప్ప సేవా సమితి సభ్యులు రమణయ్య గురుస్వామి, రామిరెడ్డి గురుస్వామి, గోవిందాయపల్లి శ్రీరాములు, రామసుబ్బారెడ్డి,శివరామిరెడ్డి, సారెరామానాయుడు, చంద్రమోహన్ రెడ్డి, రవికుమార్గౌడ్, విజయ్కు మార్ గౌడ్, కిషోర్ కుమార్ గౌడ్,రమణ, రవి శంకర్ రెడ్డి, చంద్రమోళి రెడ్డి,చుట్టుపక్కల గ్రామాల అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## వెంకటసుబ్బయ్యకు అదనపు బాధ్యతలు

**ప్రొద్దుటూరు అర్బన్, మే 31 ప్రభాతవార్త :**

ప్రొద్దుటూరు అగస్త్యేశ్వర ఆలయమునకు, మరియు శ్రీ కృష్ణ గీతాశ్రమమునకు పనిచేసిన ఎండోమెంట్ అధికారి కే. రామచంద్రాచార్యులు మే నెల 31న పదవి విరమణ చేసిన సందర్భంగా కమీషనరు దేవదాయ శాఖ ఉత్తర్వుల మేరకు గండి దేవస్థానము సహాయ కమీషనరు జే.వెంకట సుబ్బయ్యని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానము మరియు శ్రీ కృష్ణ గీతాశ్రమమునకు పూర్తి అదనపు బాధ్యతలు తీసుకోవలసిందిగా ఉత్తర్వుల మేరకు ఆయన శనివారం బాధ్యతలు చేపట్టారు.

## ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో

# ప్రవేశాల గడువు పొడిగింపు

**వేంపల్లి : మే 31 (ప్రభాత వార్త):**

ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో పీయూసి ప్రవేశాల గడువు ను పొడిగించినట్లు ట్రిపుల్ ఐటీ అడ్మిషన్ల కన్వీనర్ అమరేంద్ర కుమార్ సంద్ర తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యా శాఖ విన్నపం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆర్జీయూకేటీ పీయూసీ ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరించే తేదీని 10.06.2025 సాయంత్రం 5.00 గంటల వరకు పొడిగించబడిందని తెలిపారు. ఈ పొడిగింపును అనుసరించి, ఇంకా దరఖాస్తు చేయని విద్యార్థులు 02.06.2025 ఉదయం 10:00 గంటల నుండి ఆర్జీయూకేటీ. ఇన్ వెబ్సైట్ ద్వారా కానీ ఏపి ఆన్లైన్ కేంద్రం ద్వారా కానీ దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన విద్యార్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని చెప్పారు . అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసి, పునః లెక్కింపు లేదా పునః మూల్యాంకనంలో తమ మార్కులు పెరిగిన విద్యార్థులు కూడా మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదని , వారి సవరించిన మార్కులు నేరుగా ఎస్ ఎస్ సి బోర్డు నుండి పొందబడతాయని సూచించారు.

## ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపండి

### ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు



**సిద్ధవటం మే 31 ప్రభాతవార్త**

ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనాలు నడపాలని శనివారం మండల కేంద్రమైన సిద్ధవటం పోలీస్ లైన్ క్రాస్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు మాట్లాడుతూ ద్విచక్ర వాహదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి వాహనాల నడపాలని ఆటో వాహనాల్లో మితిమీరిన ప్రయాణికులను తరలించడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటాయని తెలిపారు సైబర్ నేరగాళ్లు పట్ల అప్రమత్తంగా ఉండాలని యాప్ డౌన్లోడ్ చేస్తే మీ అకౌంట్లో డబ్బులు పడతాయని మోసాలు చేస్తున్నారని అలాంటి వారి నమ్మి మోసపోవద్దు అని రాష్ట్ర ప్రభుత్వం ఏదో ఒక సంక్షేమ సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలకు పథకాలు అందిస్తున్నారని ఉచితంగా డబ్బులు పడతాయని సైబర్ నెరగాళ్ల మాటలు విని మోసపోవద్దని అవగాహన కల్పించామని సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సై మహమ్మద్ రఫీ ఏ ఎస్ ఐ సుబ్బరామచంద్ర, బాబయ్య, స్థానిక పోలీసులు పాల్గొన్నారు

## సామాజిక న్యాయం గురించి

## టిడిపి గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదం

**వేంపల్లి: మే 31 (ప్రభాత వార్త):**



సామాజిక న్యాయం గురించి టిడిపి పార్టీ గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు. శనివారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ పుట్టక ముందే,చంద్ర బాబు రాజకీయాలలోకి రాకముందే కాంగ్రెస్ పార్టీ విద్యా, ఉద్యోగాలలో ఎస్సీలకు 15 శాతం,ఎస్టీలకు 6 శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు యస్సీ, ఎస్టీ విద్యార్థులకు హాస్టళ్లు,గురుకుల పాఠశాలలు ప్రారంభించింది కాంగ్రెస్. వీరికి భూముల పంపిణీ ప్రారంభించింది కాంగ్రెస్. యస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కు కాంగ్రెస్ చట్టబద్ధత కల్పించింది. 60 సంవత్సరాల క్రితమే దళితుడైన దామోదరం సంజీవయ్య ను ముఖ్య మంత్రి గా,ఏఐసీసీ అధ్యక్షునిగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది. తెలుగు దేశం పార్టీ,వైకాపా, జనసేన పార్టీలు పుట్టకముందే 1970 లోనే బీసీ లకు విద్యా, ఉద్యోగాలలో 25 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది.స్థానిక సంస్థల లో బీసీ లకు 34 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ కల్పించింది. బీసీలకు హాస్టళ్లు,గురుకుల పాఠశాలలు ప్రారంభించింది. ముస్లిం మైనారిటీలకు విద్యా, ఉద్యోగాలలో 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్ దే. సామాజిక న్యాయం గురించి టిడిపి కానీ, వైకాపా కానీ, ఇతర పార్టీలు గానీ గొప్పలు చెప్పు కుంటే ఆంజనేయుని ముందు పిల్ల కోతులు కుప్పి గంతులు వేసినట్లే అని తులసి రెడ్డి అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో అమలు చేసిన సామాజిక న్యాయం అనే అంశాన్ని టిడిపి మహానాడు లో ఆరు శాసనాలలో పెట్టడం విడ్డూరమని తులసి రెడ్డి అన్నారు.

## మూడవ తేదీ కలికిరి కి రానున్న మాజీ సీఎం

**కలికిరి మే 31 ప్రభాతవార్త :**

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు భారతీయ జనతా పార్టీ జాతీయ కార్య వర్గ సభ్యులు శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి 0306 2025 (మంగళ వారం )మధ్యాహ్నం 12.25 నిమిషాలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. తదుపరు 12.35 నిమిషాలకు విమానాశ్రయం నుండి బయలుదేరి "కలికిరి" భారతీయ జనతా పార్టీ కార్యాలయం కు 2.35 నిమిషాలకు చేరుకుంటారు.04062025 (బుధ వారం) లోకల్ ప్రోగ్రామ్స్ కు హాజరు అవుతారు. 0506 2025 (గురు వారం)మధ్యాహ్నం 2.30 నిమిషాలకు తిరుపతికి బయలుదేరుతారు. కృష్ణప్ప , వ్యక్తిగత కార్యదర్శి తెలిపారు.

## ప్రతి రైతు ఐడి నమోదు తప్పనిసరి

**బ్రహ్మంగారి మఠం మే 31 ప్రభాతవార్త**



బ్రహ్మంగారిమఠం మండలం సోమిరెడ్డి పల్లె గ్రామ పంచాయతీలోని రైతులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుసంయుక్తంగా రైతునమోదుకార్యక్రమాన్ని నిర్వహించడంజరుగుతున్నదని భూమిఉన్న ప్రతిరైతునమోదు కార్యక్రమంలో పాల్గొని తమ యొక్క రైతు ఐడిని క్రియేట్ చేసుకోవాలని గ్రామవ్యవసాయసహాయకుడు సాయి కుమార్ తెలిపారు. రైతు ఐడి క్రియేట్ చేయడానికి కావలసిన పత్రాలురైతుయొక్క ఆధార్ కార్డు,రైతుయొక్క మొబైల్ నెంబరు,రైతు యొక్క వన్ బి,రైతు యొక్క బియ్యం కార్డు పై సంబంధిత పత్రాలు తీసుకుని తమ దగ్గరలోని రైతుసేవ కేంద్రాన్ని సందర్శించి రైతు నమోదు చేసుకోవాలి. రైతు భూమికి ఆధార్ లింక్ అయి ఉండాలి.రేపటి రోజున 1 వ తేదీ ఆదివారంఉదయం 11 గంటలకు సోమిరెడ్డిపల్లె గ్రామంలో రైతు ఐడ కార్డు చేయడానికి ప్రత్యేక కార్యక్రమం జరుపబడును కావున రైతులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కోరుతున్నాను.

## వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పనిసరి

**మైదుకూరు, మే 31, ప్రభాతవార్త:**

పట్టణంలో ట్రాఫిక్ అవేర్నెస్ మరియు రోడ్ సేఫ్టీ లో భాగంగా నెంబర్ ప్లేట్లు లేని మోటార్ సైకిల్ మరియు నెంబరు లేని మోటార్ సైకిల్ లను స్టేషన్ కు తీసుకొని వచ్చి వారందరికీ కౌన్సిలింగ్ చేసి ట్రాఫిక్ పై అవేర్నెస్ కల్పించడం జరిగింది.అలాగే అన్ని మోటార్ సైకిల్ వాహనాలకు నెంబర్ కొత్త నెంబర్ ప్లేట్లు తీసుకొని వచ్చి బిగించిన తర్వాత పంపించడమైనది. దొంగతనాలు మరియు చైన్ స్నాచింగ్లలో ఇలాంటి మోటార్ సైకిల్ ఎక్కువగా ఉపయోగిస్తుండటం వలన భవిష్యత్తులో నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామని మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ కె.రమణా రెడ్డి తెలిపారు.



## నందిమండలంలో వృద్దులకు పింఛన్లు

**పెండ్లిమర్రి, మే 31, ప్రభాతవార్త:**



మండలంలోని నందిమండలంలో శనివారం వృద్దులకు పింఛన్లను ఎమ్మెల్యే చైతన్యరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అర్హులైన వారికి పింఛన్లు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎవరైనా అర్హులైన వారు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలుంటే పంచాయతీ కార్యదర్శి అడిగి తెలుసుకున్నారు. అర్హులందరికి హౌసింగ్ ఇల్లు ఽకూడా మంజూరు చేస్తామన్నారు. సుబ్బారెడ్డి కొడుకును పరామర్శించిన ఎమ్మెల్యే చైతన్యరెడ్డి, ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి కిశోర్‌రెడ్డి, అన్నమయ్య శ్రీనివాస్‌రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ స్టేడియంలో "ఫ్యామిలీ యోగా"..!!..

**కడప, మే 31, ప్రభాతవార్త: :**

కడప లోని వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియం మైదానంలో ఆదివారం నిర్వహించే "ఫ్యామిలీ యోగా" కార్యక్రమంలో ఆసక్తి కలిగిన వారు కుటుంబ సభ్యులతో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు."యోగాంధ్ర 2025" మాసోత్సవాల్లో భాగంగా.. ప్రత్యేకించి ఈ ఆదివారం (జూన్ 1వ తేదీ) ఉదయం 6 గం నుండి 8 గంల వరకు ఫ్యామిలీ యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, తల్లిదండ్రులు, అవ్వతాతలు మొదలైన మూడు కేటగిరీలకు చెందిన కుటుంబ సభ్యులు కలిసి పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మే 21 నుండి జూన్ 21 వరకు నెల రోజుల పాటు జరిగే ఈ యోగా కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని, అంతర్జాతీయ యోగా వేడుకలను విజయవంతం చేయాలన్నారు. ప్రతిఒక్కరూ యోగా ఆవశ్యకతను తెలుసుకుని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలన్నారు.



## కడప నుండి యర్రగుంట్ల

## మీదుగా గుంతకల్లు ప్రత్యేక రైలు

**యర్రగుంట్ల మే 31 ప్రభాతవార్త:**

జూన్ 2వ తేదీ నుండి కడప గుంతకల్లు మధ్య ప్రత్యేక ఎక్స్. ప్రెస్ రైలు నడుపుతున్నట్లు యర్రగుంట్ల స్టేషన్ మాస్టర్ తెలిపారు. కడప నుండి తిరుపతి మీదుగా విశాఖపట్నం వెళ్ళు తిరుమల ఎక్స్.ప్రెస్‌ను కడప నుండి గుంతకల్లు వరకు సాధారణ ఎక్స్.ప్రెస్ నడుపుతున్నారు. 4 జనరల్ బోగీలాలో సాధారణ టిక్కెట్స్ తీసుకొని ప్రయాణం చేయుటకు అనుమతి లభించిది. కడప నుండి యర్రగుంట్ల, కొండాపురం, తాడిపత్రి,గుత్తి,గుంతకల్లు ప్రాంతాలకు జనరల్ టిక్కెట్స్‌తో ప్రయాణికులకు అందుబాటులో రానుంది. కడపఉదయం 7.45, యర్రగుంట్ల8.13, కొండాపురం8.39,తాడిపత్రి 9.13, గుత్తి10.03,గుంతకల్లు ఉదయం 11.15 గంటలకు చేరుకుంటుంది.

## నేటి నుండి చౌక దుకాణాల ద్వారా

# రేషన్ పంపిణీ..!!..

**కడప, మే 31, ప్రభాతవార్త: :**

ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) ద్వారా జూన్ 1వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా రేషన్ పంపిణీని రేషన్ షాపుల ద్వారా మాత్రమే పంపిణీ చేయనున్నట్లు జేసీ అదితిసింగ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రేషన్ పంపిణీ కార్యక్రమం డీలర్ల ద్వారా ఆదివారాలు మరియు సెలవు దినాలతో సహా.. 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు 15 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. నిత్యావసర సరుకులు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కార్డుదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పోర్టబిలిటీ సౌకర్యం అందుబాటులో ఉన్నందున, కార్డుదారులు తమకు సమీపంలోని ఏ రేషన్ షాప్ నుండైనా సరుకులు పొందవచ్చని, ఈ సౌకర్యాన్ని రైస్ కార్డుదారులందరూ సద్వినియోగం చేసు కోవచ్చన్నారు. 65 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు లేదా అంగ వైకల్యం ఉన్నవారు లేదా అనారోగ్యముతో మంచం మీద ఉన్న కార్డుదారుల ఇంటి వద్దకే.. డీలరు 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు మధ్యాహ్నం 12 గం. నుండి 4 గం. లోపల రేషన్ సరుకులను పంపిణీ చేస్తారని జేసీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ట



**రామాపురం మే 31 ప్రభాతవార్త**

మండలం కుమ్మరపల్లె గ్రామం సురకవాండ్లపల్లె సబ్ స్టేషన్ ఎదురుగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ట సందర్బంగా ఆలయ ధర్మకర్త గుర్రాల వెంకటరమ ణ(మన్నేరువాండ్లపల్లె) గారి ఆహ్వానం మేరకు శనివారం రోజు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసిన సందర్బంగా ఆహ్వానితులు ఆత్మీయంగా ఘనస్వాగతం పలికారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దుశ్శాలువతో సన్మానం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈసందర్బంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. భక్తి శ్రద్ధలతో గ్రామ ప్రజలు అందరు కలిసి ఆలయ పునః ప్రతిష్ట చేసి విజయవంతంగా కార్యక్రమాలను పూర్తిచేసిన ఆలయకమిటీ సభ్యులను ప్రసాద్ బాబు అభినందించారు. ఈకార్యక్రమంలో వీ వెంకటేసు, మన్నేరు రామాంజనేయులు, పసుపులేటి నాగేంద్ర, మన్నేరు రాజా, మన్నూరు గుణమూర్తి,కొట్టె శేఖర్, బడిశెట్టి రవి, వాకా వాసు,, సందిగారి వెంకటరమణ, గరికపాటి సురేంద్ర, మన్నూరు శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల తనిఖీ

**చిన్నమండెం మే 31 ప్రభాతవార్త:**



మండలంలోని బోనుమల, కేశాపురం, చిన్నమండెం 1, చిన్నమండెం 2 సచివాలయాలను శనివారం పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రామచంద్ర తనిఖీ చేశారు. ఈ సందర్బంగా యోగాంధ్ర రిజిస్ట్రేషన్ గురించి పరిశీలించారు. వృద్ధాప్య పింఛన్ల పంపిణీ ఎంత శాతం జరిగింది. గ్రామాలలో సమస్యపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు పద్మావతి. కొండయ్య, రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**ఎడ్యుకేషన్ మే 31 ప్రభాతవార్త :**



జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా అడ్మిషన్లు ప్రారంభిస్తూ విద్యార్థుల మరియు విద్యార్థుల తల్లిదండ్రులును మోసం చేసే విధంగా మరియు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరు పోగు రవి విమర్శించారు కానీ విద్యాశాఖ అధికారులు విద్యాసంస్థలపై ఇటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. విద్యార్థులకి పాఠశాలల్లో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకపోయినా మా దగ్గర అన్ని సదుపాయాలు ఉన్నాయని చెప్పి తల్లిదండ్రులను బురిడీ మాటలతో చదువు పేరుతో దోపిడికి గురవుతున్నటువంటి విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అలాంటి విద్యా సంస్థలను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా విద్యారంగాన్ని అభివృద్ధి చేసే రకంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా అనుమతులేని విద్యాసంస్థలను సీజ్ చేసి చర్యలు తీసుకోవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అభినయ్, నగర నాయకులు ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు



**మదనపల్లెక్రైమ్, మే 31 ప్రభాతవార్త.**

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవని మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర హెచ్చరించారు. శనివారం పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యంగా బెంగళూరు బస్టాండ్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ వ్యాపారులు, హోటళ్ల నిర్వాహకులు వాహనాలను అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసి ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదన్నారు. దుకాణాలు, హోటళ్లు, తోపుడు బండ్ల వద్ద నిలిపిన వాహనాలను తీయించారు. మరోసారి వాహనాలను నిలిపితే సంబంధిత వ్యాపారస్తులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు అందరూ సహకరించాలని కోరారు. సీటీఎం రోడ్డుల్లో ట్రాఫిక్ పోలీసులతో కలిసి డీఎస్పీ ట్రాఫిక్ సమస్యను పరిశీలించారు.

## క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన బీటెక్ సుమన్

**పెద్దమండెం మే 31 ప్రభాతవార్త**



మండలంలో శనివారం క్రికెట్ టోర్నమెంట్ను కూటమి నాయకులు బిటెక్ సుమన్ శనివారం ప్రారంభించారు నేటి నుండి 15 రోజుల పాటు ఈ టోర్నమెంట్ జరుగుతుందని అన్నారు ఇందులో ప్రవేశ రుసుము 1000 రూపాయలుగా నిర్ణయించారు ఇందులో 12 టీం లో పాల్గొంటున్నాయని తెలిపారు వీరిలో మొదటి విజేతకు 22.116 లు కాగా రెండవ బహుమతి 12, 116గా నిర్ణయించారు. జూన్ 15 న ఫైనల్స్ జరుగుతాయని బహుమతి ప్రధానం చేయడానికి తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ జై చంద్ర రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేస్తామని తెలిపారు ఇందులో పాల్గొంటున్న టీంలో సక్రమంగా న్యాయబద్ధంగా ఎలాంటి గొడవలు లేకుండా ఆడాలన్నారు.

## పింఛన్‌తో ఆనందం : సర్పంచ్

**వీరబల్లి, మే32, ప్రభాత వార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో ప్రతి అవ్వ తాత మోములో నవ్వు చూడడమే ముఖ్య ఉద్దేశమని మట్లి సర్పంచ్ నాగార్జున చారి అన్నారు. శనివారం ముందస్తు ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో భాగంగా మండల టిడిపి అధ్యక్షుడు భానుగోపాల్ రాజుతో కలిసి పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదవారిని ఆదుకోవాలన్న ఉద్దేశంతో నెల నెల పింఛన్లు అందజేస్తున్నారు. ఈ పర్యాయం ఒకటవ తారీకు సెలవు కావడం వల్ల లబ్ధిదారులకు అసౌకర్యం లేకుండా పింఛన్లు ఒకరోజు ముందే అందించడం జరిగిందన్నారు. పింఛన్లు విధిగా పంపిణీ చేస్తూ వారందరి ఆదరాభిమానాలను చూరగొంటున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగభూషణం నాయుడు, మరియు అధికా రులు పాల్గొనడం జరిగినది.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యేషాజహాన్ బాషా**



పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**మదనపల్లి మే 31 ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమంటూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. శనివారం మదనపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డులలో మార్పులు చేర్పులు కూడా సచివాలయ పరిధిలో జరుగుతున్నాయన్నారు. కొత్త రేషన్ కార్డులు కు కూడా ప్రజలు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. జూన్ 1 నుంచి నిత్యవసర సరుకులు చౌకు దుకాణం లోనే ప్రజలకు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమ కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. అనంతరం ఎమ్మెల్యే బాబు కాలనీ, ఈశ్వరమ్మ కాలనీలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను బాధితులకు అందజేశారు. అనారోగ్యాలకు గురైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయడం జరుగుతుందన్నారు.

## జూన్ 4న వెన్నుపోటు దినోత్సవం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

**మదనపల్లి మే 31 ప్రభుత్వవార్త**

జూన్ 4న వెన్నుపోటు దినోత్సవం సందర్భంగా వైసిపి నాయకులు శనివారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మదనపల్లె సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను భ్రమల్లో పెట్టి అధికారంలోకి వచ్చి జూన్ 4వ ఏడాది అవుతుందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు ఏ ఒక్కరోజు కూడా ప్రజల గురించి ఆలోచన చేయని ఒక దుర్మార్గమైన పాలనను సాగిస్తున్నారని అన్నారు. ఈ వంచనను ప్రశ్నిస్తూ వైఎస్సార్సీపీ తలపెట్టిన వెన్నుపోటు దినం నిరసనలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కళ్లు తెరిపిస్తామని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ఆద్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు అరాచక విధానాలను పరిచయం చేసిందన్నారు. ఒక్క ఎన్నికల హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా, అడ్డంగా ప్రజలను మోసం చేయడం చరిత్రలో ఎప్పుడూ జరిగి ఉండదన్నారు. ఈ సమావేశంలో మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

**సిద్ధవటం మే 31 ప్రభాతవార్త:**

సిద్ధవటం మండలం కనుమలోపల్లె రైల్వే స్టేషన్ సమీపాన కడప పోలీస్ కంట్రోల్ రూమ్ నందు పనిచేస్తున్న ఏఎస్ఐ బుక్కే పురుషోత్తం నాయక్ 53 సంవత్సరాలు శనివారం ఉదయం 6:35 నిమిషములకు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుని మరణించినాడు. అతని స్వగృహము కల్లూరు పల్లె తాండ చక్రాయపేట మండలం. కడప రైల్వే పోలీసులు డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ తరలించారు. కారణాలు తెలియాల్సి ఉంది.

## ఎయిడ్స్‌పై అవగాహనా కార్యక్రమం



**గాలివీడు, మే 31(ప్రభాతవార్త):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, కోర్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో గాలివీడులోని ఆర్టీసీ బస్టాండు ఆవరణంలో కెసి నటరాజ్ కళా బృందంతో వీధి నాటకాల ద్వారా హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవీ/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలిసి జీవించాలి, హెచ్ఐవీ/ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు, చికిత్స గూర్చి, కండోమ్ యొక్క ఉపయోగం గూర్చి, హెచ్ఐవీ/ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి ప్రజలకు కెసి నటరాజ్ కళా బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిలర్, ఎల్‌డబ్ల్యు సంస్థ సిబ్బంది మహబూబ్‌బాషా, డీఆర్‌పీ అల్లావలి, పీసీఎస్ సంస్థ సభ్యులు స్వాతి, చంద్రకళ, నాగేశ్వరమ్మ, ఖాదర్‌వలి కళాకారులు, పట్టణవాసులు పాల్గొన్నారు.

## అటానమస్ హోదా పొందిన గౌతమి మహిళా ఇంజినీరింగ్ కళాశాల

**ప్రొద్దుటూరు మే 31 ప్రభాతవార్త**



మండల పరిధిలోని మహిళా విద్యా నైపుణ్యానికి, నిబద్ధతకు పేరుగాంచిన విద్యా సంస్థ గౌతమి మహిళా ఇంజినీరింగ్ కళాశాల కు 29 మే 2025 నుండి అమలులోకి వచ్చేలా విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమీషన్ (యుజిసి), న్యూఢిల్లీ ద్వారా స్వయం ప్రతిపత్తి (అటానమస్) హోదాను పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రామ సుబ్బమ్మ తెలియ చేశారు. స్వయంప్రతిపత్తి హోదా 5 ఏళ్లపాటు కొనసాగుతుందని కళాశాల అనుబంధ విశ్వవిద్యాలయం మరియు యుజిసి ద్వారా కాలానుగుణ సమీక్షల ద్వారా పర్యవేక్షించబడుతుంది అని అన్నారు. కరస్పాండెంట్ కె బాబామ్మ మాట్లాడుతూ ఈ విజయం పట్ల గర్వం వ్యక్తం చేస్తూ, "స్వయంప్రతిపత్తి మాకు మరింత క్రియాశీలక మరియు పరిశ్రమసంబంధిత విద్యా అనుభవాన్ని అందించడానికి శక్తినిస్తుందన్నారు. ఇది మా అధ్యాపకుల అంకిత భావం మరియు మా విద్యార్థుల కృషికి నిదర్శనం" అని అన్నారు. ఈ ముఖ్యమైన మైలురాయి విద్యా స్వేచ్ఛ మరియు ఆవిష్కరణల వైపు కళాశాల ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది అని స్వయంప్రతిపత్తి ప్రదానం సంస్థ యొక్క స్థిరమైన విద్యా పనితీరు, బలమైన మౌలిక సదుపాయాలు మరియు ఉన్నత విద్యలో నాణ్యతా ప్రమాణాలకు కట్టుబడి ఉండటాన్ని గుర్తిస్తుందని డైరెక్టర్లు సి నాగూర్ మరియు బి రవీంద్రా రెడ్డి లు తెలియ చేశారు. జేఎన్టీయూ పరిధిలో క్రీడా పోటీలతోపాటు జాతీయ స్థాయి క్రీడా పోటీలలో మా విద్యార్థులు ప్రతిభ కనపరుస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా స్థాపించిన 16 సంవత్సరాల లో మా కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. కో డైరెక్టర్ శ్రీమతి సి శైలూష ఈ హోదా పట్ల ఆనందం వ్యక్తం చేసి, విభాగాధిపతి, అధ్యాపకులు మరియూ సిబ్బందిని అభినందించారు.

## కొత్త పింఛన్లు ఊసే లేదు

**పీలేరు మే 31 ప్రభాతవార్త :**



ఎన్నికల ముందు దొంగ హామీలతో ప్రజలను మోసం చేసి, దగా చేసి, గెలిచి, గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం లో కొత్త పింఛన్ల ఊసే లేదని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పీలేరు నియోజకవర్గం "సమాచార హక్కు చట్టం" అధ్యక్షులు మద్దిరాళ్ళ మల్లికార్జున అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న ఇచ్చిన హామీలు నెరవేర్చలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉండటం చాలా బాధాకరం అన్నారు. కూటమి ప్రభుత్వం వస్తే, కొత్త పెన్షన్లు వస్తాయనే పేరాశతో, ఓట్లు వేసి అందలం ఎక్కిస్తే, పేదవారి ఆశలు అడియాశలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఒక్క ఓ సీలకు తప్పా, మిగిలిన కులాల వారందరికీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మొదలగు వారికి 50 సంవత్సరాలకే పింఛన్లు ఇస్తామని, ఉత్తర ప్రగడ్బాలు పలికి, గెలిచి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం నోట ఆమాటే రాకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఏరు దాట్నేతవరకు ఓడ మల్లన్న. ఏరు దాటాక బోడి మల్లన్న. అనే చందంగా ఈ కూటమి ప్రభుత్వం ఉందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వికలాంగులు, మానసిక వికలాంగులు, మంచానికే పరిమితమైన పింఛను లబ్ధిదారులను దశల వారి వెరిఫికేషన్ పేరుతో అనేక ఇక్కట్లకు గురి చేస్తూ, వెరిఫికేషన్ పూర్తయిన తదుపరి ఎంతమందికి పింఛన్లు ఇస్తారో, నిజనిర్ధారణ చేసుకొని చెప్పాలన్నారు. కొత్త పెన్షన్లు కోసం అర్హులైన నిరుపేదలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారని,ఇకనైనా కొత్త పెన్షన్లు మంజూరు చేసే దిశగా ప్రస్తుత ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. ఇంకా కల్లబొల్లి మాయమాటలు చెబుతూ, కాలయాపన చేస్తున్న, ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన సమయంలో, తగిన విధంగా, బుద్ధి చెబుతారన్నారు.

## కోతకు గురైన భూములపై సీఎం దృష్టికి,

**సిద్ధవటం మే 31 ప్రభాతవార్త:**



పెన్నా వరద బీభత్సంలో లింగంపల్లి, కడ పాయ పల్లె గ్రామాలకు చెందిన రైతుల భూములు పెన్నా వరద బీభత్సంలో వరద నీటి ప్రభావం వల్ల పెన్నా నది ఆనుకొని ఉన్న రైతుల భూములు కోతకు గురి కావడంతో రాజంపేట టిడిపి ఆ పార్లమెంట్ కార్యదర్శి నాగ మునిరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా టిడిపి పార్లమెంట్ కార్యదర్శి నాగ మునిరెడ్డి మండల కేంద్రమైన సిద్ధవటం లో శనివారం మాట్లాడుతూ రాయలసీమ గడ్డ కడపలో జరిగిన మహానాడు కార్యక్రమంలో భాగంగా మే 28 తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి పెన్నా నది వరద బీభత్సంలో కోతకు గురైన లింగంపల్లి కడ పాయపల్లె రైతుల భూముల విషయంపై సీఎం దృష్టికి తీసుకెళ్లామని కోతకు గురైన భూముల రైతుల వివరాలు సర్వే నెంబర్లతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందజేయాలని సీఎం సూచించినట్లు తెలిపారు, జ్యోతి, ఖాదర్ బంగ్లా పెన్నా నదిపై వంతెన నిర్మాణం పనులపై సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు రాజంపేట టిడిపి పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి తెలిపారు

## అంజుమన్ అహలే ఇస్లాం కమిటీ అధ్యక్షునిగా విఎస్ ముక్తియార్



**ప్రొద్దుటూరు, మే 31 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు అంజుమన్ అహలే ఇస్లాం నూతన కమిటీ అధ్యక్షునిగా విఎస్ ముక్తియార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం స్థానిక ఆసారే షరీఫ్ దర్గా ఆవరణలో ఏర్పాటుచేసిన సర్వ సభ్య సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణంలోని పలు దర్గాల నుంచి ఎన్నికైన కమిటీ సభ్యులు ఎన్నికల నిర్వహణ అధికారుల సమక్షంలో కొత్త అధ్యక్షున్ని, నూతన కమిటీని ఎన్నుకున్నారు. మూడేళ్ల పాటు ఈ కొత్త కమిటీ ధార్మిక, సేవా కార్యక్రమాల్లో, మసీదుల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటుంది. ఐదు మంది సెనేట్ సభ్యులు, ఆరుగురు ఎలక్షన్ కమిటీ అడ్వకేట్లు ఇనయతుల్లా, దాదాపీర్, అబ్దుల్ లతీఫ్, షకీల్, నూరుల్లా, లాలూ సాహెబ్, జిలానీ బాషాలు ఎన్నిక నిర్వహించారు. నూతన అధ్యక్షునిగా మైనార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ ఇంచార్జ్ చైర్మెన్ వీఎస్ ముక్తియార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బొల్లారం బాష, ఉపాధ్యక్షులు గా జె. మహమూద్, సెక్రటరీ గా ఖురేషి ఇలియాస్, జాయింట్ సెక్రటరీగా వి.మాబాష, పూల నజీర్, ట్రెజరర్ గా వల్లూరు ఖాదర్ వలి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముస్లిం సమాజానికి అన్ని విధాలుగా సేవ చేసే వారినే ఈ కొత్త కమిటీగా ఎన్నుకున్నామని, కొందరు వ్యక్తులు కమిటీ సభ్యుల ఎన్నిక విషయంలో అనేక విమర్శలు చేస్తున్నారని, కమిటీకి సభ్యులు ఎలా ఎన్నుకోవాలో చెబుతున్నారని, నిబంధనల మేరకే, అందరి ఆమోదంతోనే పట్టణంలోని అన్ని మసీదుల నుంచి సభ్యులను ఎన్నుకుని ఆ తరువాత ఈ అధ్యక్ష, కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగిందని ఎన్నిక కమిషనర్ అడ్వకేట్ జిలానీ భాష, దాదాపీర్, ఇతర సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా ముక్తియార్ మాట్లాడుతూ ముస్లిం సమాజ అభివృద్ధికై అంజుమన్ ఆకలే ఇస్లాం కమిటీ అధ్యక్షునిగా తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయక కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## 108 సేవల తనిఖీ

**పీలేరు మే 31 ప్రభాతవార్త:**



పరిశీలిస్తున్న డిసి డాక్టర్ లోకవర్ధన్

పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రి లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలను, 108 వాహనాల సేవలను అన్నమయ్య జిల్లా సమన్వయకర్త డాక్టర్ లోకవర్ధన్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిసి మాట్లాడుతూ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవల్లో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో సర్జరీలు జరిగేలా వైద్య మిత్రలు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే ఎన్టీఆర్ వైద్య సేవల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం రోజూ వారీ ఓపి వివరాలు, వారిలో ఎంతమంది ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో నమోదు అయ్యారని ఆరా తీశారు. అనంతరం ఎన్టీఆర్ వైద్య సేవ వార్డులోని రోగులను కలసి వారికి అందుతున్న సేవల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం 108 అంబులెన్సు ను పరిశీలించి జాబితా ప్రకారం లాగ్‌బుక్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య మిత్ర లక్ష్మి, 108 సిబ్బంది పాల్గొన్నారు.

## జాయింట్ సెక్రటరీగా వినయ్ కుమార్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి : మే 31 ప్రభాతవార్త**



వైఎస్సార్సీపి రాష్ట్ర యూత్ వింగ్ జాయింట్ సెక్రటరీ గా కాలాడి వినయ్ కుమార్ రెడ్డి ఎన్నికైనట్లు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం కాలాడి వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నన్ను నమ్మి ఇంతటి బాధ్యతాయుతమైన స్టేట్ యూత్ వింగ్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నికకు సహకరించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, ఎంపీ మిదున్‌రెడ్డికి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డికి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్ రమేష్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## విత్తన దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ



**మైదుకూరు, మే 31, ప్రభాతవార్త:**

మండలంలోని పలు దుకాణాల్లో ఏడీ ఏ కృష్ణమూర్తి మరియు స్థానిక మండల వ్యవసాయ అధికారి బలగంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎడి ఏ కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం విత్తనాలు,ఎరువుల డీలర్ల దుకాణాలు తనిఖీ చేయడం జరిగిందని అన్నారు.నకిలీ విత్తనాలు ,ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.నగదు బిల్లును రైతులకు ఇవ్వాలని సూచించారు. కాలం చెల్లిన మందులను,విత్తనాలను దుకాణాల్లో ఎట్టి పరిస్థితుల్లో ఉంచరాదు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి రోజు స్టాక్ రిజిస్టర్,బిల్లు పుస్తకాలను అప్డేట్ చేసి ఉంచాలని తెలిపారు. ధరల పట్టిక,స్టాక్ బోర్డ్ అప్డేట్ చేయాలని సూచించారు.అనుమతి లేని వాటిని రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. లైసెన్స్ లు లేకుండా గ్రామాల్లో ఎవరైనా విత్తనాలు గాని, ఎరువులు గాని, పురుగు మందులు, గాని విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. రైతు సోదరులు లైసెన్స్ కలిగిన దుకాణాల్లో మాత్రమే,అనుమతి ఉన్న వాటిని మాత్రమే కొనుగోలు చేసి నగదు బిల్లు పొంది భద్రపరచుకోవాలి అన్నారు. గ్రామాల్లో అనామక వ్యక్తులు ద్వారా కొనుగోలు చేసి మోసపోరాదని తెలిపారు. అటువంటి వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తుంటే వెంటనే మండల వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకుని రావాలి అన్నారు. అటువంటి వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటలపై అవగాహన కార్యక్రమం



**కలికిరి మే 31 ప్రభాతవార్త :**

ఉద్యాన పంటలపై, పాడి పశువుల్లో పథకాలపై అవగాహన శనివారం కలికిరి మండలంలోని రాజువారిపల్లెలో కె.వి.కె కలికిరి సమన్వయకర్త డాక్టర్ కె. మంజుల ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప అభయాన్ నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ రాజా నాయక్ (ప్రొఫెసర్, ఉద్యానవన విభాగం అనంతరాజుపేట కళాశాల) వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని కలికిరి ప్రాంతంలో రైతులు షేడ్ నెట్ నిర్మించి ఆర్కిడ్, హెలికోనియా పూల మొక్కల సాగు అందులో ఎలా చేయాలి, మార్కెటింగ్ వివరాలు తెలిపారు. బంతి, చైనా ఆస్టర్ పూల సాగు ఆగస్టు మరియు సెప్టెంబర్ నెలలో సాగు చేసి ఆదాయం పొందవచ్చునని తెలిపారు. వర్మీ వాష్, వేప పిండి వంటి వాటిని పంటలలో ఉపయోగించే విధానం తెలిపారు. గిరినాథ్ రెడ్డి పశువైద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్నటువంటి మినీ గోకులం, షెడ్లు, దాణా పై రాయితీలను వివరించారు. పశుపోషణలో పాటించాల్సిన శాస్త్రీయ పద్ధతుల్ని , దాణా తయారీని వివరించారు. రైతులు అడిగిన పశువుల్లో వస్తున్నటువంటి సమస్యలైనా కట్టు సమస్య, నులిపురుగులు, పిడుదులు, పొదుగువాపు నివారణ గురించి తెలిపారు. సుకుమార్ రెడ్డి (పీలేరు ఉద్యానధికారి) మాట్లాడుతూ ఉద్యాన పంటల్లో ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు అయిన ఫ్రూట్ కవర్స్ ప్యాక్ హౌస్, పూల తోటల పెంపకం, ఫారం పాండ్లు మరియు ఇతర వాటి గురించి తెలిపారు. డా. వై. పీరు సాహెబ్ (సస్యరక్షణ విభాగం, కెవికె) వారు వేరుశనగలో మొదలు కుళ్ళు, వేరుకుళ్ళు తెగులు నివారణగా కార్బన్డిజం + మ్యాంకొజెబ్ 2 గ్రాములు కిలో విత్తనాకి కలిపి విత్తన శుద్ధి చేసి చూపించారు. ఈ కార్యక్రమం గురించి రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు..

## ఎల్లమ్మ తల్లి తిరుణాల మహోత్సవ కార్యక్రమం

**లక్కిరెడ్డిపల్లె, మే 31 ప్రభాత వార్త**

ఈనెల 4, 5న శ్రీ ఎల్లమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవ కార్యక్రమంను నిర్వహించనున్నట్లు బూడిదగుంటపల్లి శనివారం గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమాన్నీ వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే రెడ్డప్ప గారి రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహింప తలపెట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ నెల 4న అమ్మవారికి అభిషేక పూజలు, అలంకరణ, తదుపరి అన్నదాన కార్యక్రమంను నిర్వహించినట్లు తెలిపారు. రాత్రికి చాందిని బండ్ల మెరవణి, హరికథ కాలక్షేపం జరుగునని తెలిపారు. 5న అమ్మవారికి బోనాలు సమర్పణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్నికి మండలంలోని యావన్మంది భక్తులు పాల్గొనాలని కోరారు.

## రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీ

**మైదుకూరు, మే 31, ప్రభాతవార్త:**

పట్టణ పల్లె గ్రామ లబ్ధిదారులు తమ నివాస ప్రాంతాలకు దగ్గరలో ఉన్న రేషన్ షాపుల్లో సరుకులు తీసుకోవాలని వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేస్తామని తహసీల్దార్ తెలిపారు. రేషన్ సరుకుల పంపిణీ ప్రతి డీలర్ పండుగ వాతావరణంలో చేయాలని మైదుకూరు మండల తాసిల్దార్ రాజ సింహం నరేంద్ర తెలిపారు. ప్రతి ఒక్కరికి రేషన్ అందేలా ఎండియు వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. 60 సంవత్సరాల నిండిన వృద్ధులకు, వికలాంగులకు ప్రతినెల 5వ తేదీ లోపు ఇంటి వద్దకే సరుకులు అందిస్తామని స్పష్టం చేశారు. వినియోదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా డీలర్లు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో అవకతవకలకు తావు లేకుండా పంపిణీ చేయాలన్నారు. ప్రతి డీలరు ఈపోస్, వేయింగ్ మిషన్ల పనితీరు ముందుగానే పరిశీలించుకోవాలన్నారు. వినియోదారులకు సక్రమంగా సరుకులను పంపిణీ చేయాలని తెలిపారు.

## 96శాతం పింఛన్లు పంపిణీ

**దువ్వూరు, మే 31, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని 15గ్రామ సచివాలయాల పరిధిలో శనివారం 96శాతం పింఛన్లు పంపిణీ చేసినట్లు ఇంచార్జ్ ఎంపీడీఓ హరికృష్ణ తెలిపారు. 1వ తేది ఆదివారం సెలవు అయినందున మే 31నే పింఛన్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. 15గ్రామ సచివాలయాల పరిధిలో 126మంది సచివాలయ సిబ్బందిని వినియోగించామన్నారు. మిగతా 4శాతం మందికి ఆయా సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి 1, 2వ తేదీలలో పంపిణీ చేస్తారని తెలిపారు.

## స్వాస్థ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం రక్త పోటు దినం అవగాహన

**రామసముద్రం మే 31 ప్రభాతవార్త**

సత్సంగ్ ఫౌండేషన్ మరియు స్వాస్థ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం పొగాకు, రక్తపోటు నివారణ దినం యొక్క అవగాహన ప్రజలకు క్లుప్తంగా వివరించారు. అవగాహనలో పొగాకు, రక్తపోటు లక్షణాలు మరియు ప్రమాదాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్వాస్థ హాస్పిటల్ వైద్యులు బృందం డాక్టర్ లతశ్రీ, డాక్టర్ ఆదర్శ్ మునిసిపల్ వర్కర్స్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో స్వాస్థ హాస్పిటల్ ఫీల్డ్ ఆఫీసర్ పవన్, ప్రజలు పాల్గొన్నారు. అలాగే పెద్ద కురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమల రెడ్డి పల్లె గ్రామంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం ర్యాలీ ని సి హెచ్ ఓ ఉమా దేవి సిబ్బంది ర్యాలీ గా వెళ్లి పొగాకు వల్ల కలిగే నష్టాలు గురించి ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ రెడ్డి శేఖర్,సి హెచ్ ఓ ఉమాదేవి, గాయిత్రి, లక్ష్మి దేవి, భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణ మరియు పునరావాస ప్రచార కార్యక్రమాలు



రాయచోటి, మే 31 ప్రభాతవార్త

బాలల మరియు కౌమార కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయంగా జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ చర్యలు చేపట్టాలని, జూన్ 1 నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ మరియు పునరావాస ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని తన చాంబర్లో దేశవ్యాప్తంగా జూన్ 1 నుండి జూన్ 30 వరకు చేపట్టనున్న బాలల మరియు కౌమార దశ పిల్లల సంరక్షణ మరియు పునరావాస ప్రచార కార్యక్రమం పై కార్మిక శాఖ, పోలీస్, విద్య, వైద్య తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక శాఖ జిల్లా అధికారి రంగరాజు జూన్ 1 నుండి 30 వరకు అన్నమయ్య జిల్లాలో జరగబోయే బాలల సంరక్షణ మరియు పునరావాస ప్రచార కార్యక్రమాల గురించి పలు విషయాలను కలెక్టర్కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ.... బాలల సంరక్షణ మరియు వారి పునరావాసమే ధ్యేయంగా జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ పని చేయాలని సూచించారు. బాలల సంక్షేమ కమిటీ సభ్యులు ఈ ప్రచార కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ కమిటీతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీసు శాఖ వారు టాస్క్ ఫోర్స్ కమిటీకి అన్ని రకాల సహకారాలు అందించి బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. చైల్డ్ లైన్ వారు ఎన్జీవోల సహకారంతో బాల కార్మిక వ్యవస్థ జిల్లాలో ఎక్కడెక్కడ ఉందో తెలియజేసి తగిన చర్యలు చేపట్టాలన్నారు. బచ్పన్ బచావో ఆందోళన సభ్యులు కమిటీకి అనే రకాల సహకారాలు అందివ్వాలని పేర్కొన్నారు. సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జిల్లా వివిధ పాఠశాలలలో డ్రాప్ అవుట్ అయిన విద్యార్థుల వివరాలు తెలియజేసి టాస్క్ ఫోర్స్ కమిటీ పునరావాస కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ ఆధ్వర్యంలో బాలా మరియు కౌమార కార్మిక వ్యవస్థ (నిషేధం మరియు నియంత్రణ) చట్టం 1986, సవరణ చట్టం 2016 పై రూపొందించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కార్మిక శాఖ అధికారి రంగరాజు, పోలీస్ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తాళ్లపాకలో పింఛన్ల పంపిణీ పరిశీలించిన జిల్లా కలెక్టర్



పింఛన్ల పంపిణీ పరిశీలిస్తున్న కలెక్టర్, జేసీ



అన్నమయ్య థీమ్ పార్క్ పరిశీలిస్తున్న కలెక్టర్

రాజంపేట అర్బన్, మే31 ప్రభాతవార్త

తాళ్ళపాక గ్రామంలో ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పంపిణీ జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల పంపిణీ చేపట్టిన నేపథ్యంలో కలెక్టర్ తనిఖీని చేపట్టారు. జిల్లా పంపిణీకి సంబంధించి సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని పరిశీలించారు. అంతేకాకుండా పింఛన్ సొమ్ము మొత్తం నాలుగు వేలు ఇస్తున్నారా తక్కువ ఇస్తున్నారా అని కూడా ఆరా తీశారు. పింఛన్ సొమ్ము తక్కువ ఇస్తున్నట్లు అయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఈనెల 7న అన్నమయ్య థీమ్ పార్క్ లో జరగనున్న యోగంధ్ర కార్యక్రమంపై పరిశీలించారు. ఏర్పాట్ల గురించి చర్చించారు. యోగాంధ్రకు పెద్ద ఎత్తున సాధకులు వచ్చేలా చూడాలని సూచించారు. కలెక్టర్తో పాటు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, రాజంపేట తాసిల్దార్ పీర్ మున్నీ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ యల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు








వీరబల్లి, మే31, ప్రభాతవార్త:

మండలం లోని వంగిమళ్ళ పెద్దూరులో శ్రీ యల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు శనివారం 3వ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అమ్మవారికి లక్ష్మీనగర్ కు చెందిన అనిపిరెడ్డి కుటుంబం వారు జొన్నల సాంగెం, కావలిగడ్డ కు చెందిన యాదవుల కుటుంబం వారు పాలు సాంగెం, నల్లపర్వతయ్యగారిపల్లె కు చెందిన పెద్దిరెడ్డిగారి కుటుంబం వారు చీర సాంగెం, నాగిరెడ్డిగారిపల్లె కు చెందిన నాగిరెడ్డిగారి కుటుంబం వారు అమ్మవారికి ఆడబిడ్డ సాంగెం (వడిబ్యాళ్ళ) ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించి పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి సిద్దుల బోనం పట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం నిండు జాతర ప్రారంభమైంది. భక్తులు చేపట్టిన ఊరేగింపులో పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. జాతర కు వచ్చే భక్తుల కోసం దాతలు అన్నదానం ఏర్పాటు చేశారు.

# వైభవంగా ప్రారంభమైన జ్యేష్ఠ పూజ కార్యక్రమలు





బద్వేలు, మే 31, ప్రభాతవార్త

బద్వేల్ నియోజకవర్గం వల్లెరవారి పల్లె గ్రామంలో వేలసిన స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం నందు జ్యేష్ఠ మాసం ఆరంభం తో మొదటి శనివారం సందర్భంగా వేకువ జామున నుంచి స్వామి వారికి ప్రత్యేక అభిషేకం పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. తదుపరి వచ్చిన భక్తులకు స్వామివారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. స్వామినీ దర్శించుకున్న పలువురు మాట్లాడుతూ స్వామి మూల విరాట్ లో అద్భుతమైన శక్తి ఉన్నదని, అది ప్రత్యక్షంగా మాకు అనుభూతి తెలుస్తుందని, స్వామి వారిని చూసి మనసులో అనుకున్న కోరికలు వెంటనే నెరవేరుతు మనశ్శాంతిని, ప్రశాంతతను ఇస్తూ చీడ పీడ దోషాలను తొలగిస్తున్నారని తెలియజేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఎందుకు సహకరించిన ఒంటెరు.సాంబయ్య , సతీమణి లక్ష్మీదేవి లతో పాటు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సూపర్ సిక్స్ అమలు చేయలేక

# చేతులెత్తేసిన కూటమి సర్కార్

జమ్మలమడుగు, మే 31, ప్రభాతవార్త:

రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం టీడీపీ, జనసేన, బీజేపీలు ఇష్టారాజ్యంగా హామీలు ఇచ్చారు. అందులో సూపర్ సిక్స్ పేరుతో పెట్టిన పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూరుస్తామని అసత్య ప్రచారం చేసే అధికారంలోకి వచ్చారు. అధికారంలోనికి వచ్చిన తరువాత కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జమ్మలమడుగు టౌన్కు చెందిన పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం వై.ఎస్.జగన్ నవరత్నాల పేరుతో ప్రజలకు పథకాలు అందించారు. ప్రజలకు మేలు చేయడం కోసం బటన్ నొక్కుతూ ప్రజలకు లబ్ధి చేకూర్చారు. గతంలో బటన్ నొక్కే సీఎం అంటూ ప్రచారం చేశారు. ప్రస్తుతం చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్, బీజేపీలు కలిసి కనీసం బటన్ నొక్కలేకపోయారన్నారు. ప్రజలకు ఆడబిడ్డ



పథకం, నిరుద్యోగ భృతి, రైతులకు రూ.20వేలు ఇస్తామని చెప్పి ఇంత వరకు ఒక్క పైసా కూడా జమ చేయలేదన్నారు. సూపర్ సిక్స్తో పాటు 143 హామీలను ఒక్కటి కూడా సక్రమంగా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగిన మహానాడులో ఈ విషయం పూర్తిగా స్పష్టంగా కనబడుతోందన్నారు. ఎక్కడ కూడా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు గురించి చెప్పలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం ప్రజల తరుపున వైసీపీ పోరాటం చేస్తోందన్నారు. అందులో భాగంగా ఈ నెల 4వ తేదీ వెన్నుపోటు దినంగా వైసీపీ చేపట్టబోయే కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు భారీగా తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నాయకులతో కలిసి వెన్నుపోటు దినం పోస్టర్లను విడుదల చేశారు.

# నాలుగేళ్లలో వార్డుల్లో అభివృద్ధి శూన్యం

## కౌన్సిల్ మీటింగగ్ ను బహిష్కరించిన కౌన్సిలర్లు

మదనపల్లి మే 31 ప్రభాతవార్త

నాలుగేళ్ల పదవీకాలంలో ఇప్పటివరకు వార్డుల్లో అభివృద్ధి శూన్యం అంటూ వైసీపీ కాన్సర్లు నిరసన వ్యక్తం చేస్తూ కౌన్సిల్ మీటింగ్ ను వాక్ అవుట్ చేశారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్పర్సన్ మనూజ రెడ్డి అధ్యక్షతన జరిగింది. తొలి త సమావేశంలో చైర్పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో వర్షాకాలం లో ప్రజలు అంటు రోగాలకు గురికాకుండా శానిటేషన్ శుభ్రం చేయాలన్నారు. వార్డుల్లో దోమల నివారణకు ప్రత్యేకంగా పాగింగ్ చేపట్టాలన్నారు. అనంతరం 16వ వార్డు కౌన్సిలర్ రాజేష్ మాట్లాడుతూ తమ వార్డులోని నాలుగు సచివాలయాల్లో సచివాలయ సిబ్బంది అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా వీఆర్వో ప్రజలకు ఏమాత్రం అందుబాటులో లేరన్నారు. తన నాలుగేళ్ల పదవీకాలంలో కేవలం 4 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల తాను నిరసన వ్యక్తం చేస్తూ కౌన్సిల్ మీట్ నుండి వాకౌట్ చేశారు. అనంతరం మరో 33 వ వార్డు కౌన్సిలర్ వెంకటరమణమాట్లాడుతూ తన వార్డులో కూడా అభివృద్ధి పనుల్లో అధికారులు వివక్షత చూపారని నాలుగేళ్ల పదవి కాలంలో కేవలం 5 లక్షల రూపాయలు పనులు చె చేపట్టడం చాలా బాధాకరమన్నారు . పక్క వార్డులో కోట్లాది రూపాయలు అభివృద్ధి పనులుజరుగుతున్నాయని అతి పెద్ద వార్డుగా ఉన్న తనకు అన్యాయం చేశారని కౌన్సిల్ సమావేశం నుంచి వాకౌట్ చేశారు. 26 వార్డు కౌన్సిలర్ తులసి రామకృష్ణ మాట్లాడుతూ తన వార్డులో అభివృద్ధి పనులు ఏమాత్రం చేపట్టక కోవడం బాధాకరమన్నారు .చేశారు. కమిషనర్ ప్రమీల మాట్లాడుతూ చేసిన అభివృద్ధి పనులకు గత కొన్ని నెలలుగా గుత్తెదారులకు బిల్లులు రాకపోవడం వల్లే వార్డులో పనులుచేపట్టలేకపోతున్నామన్నారు. ఇప్పటివరకు సుమారు 20 కోట్ల రూపాయలు వరకు గుతేదారులకు బిల్లులు పెండింగ్లో ఉన్నాయన్నారు. టెండర్లు పిలిచిన గుత్తేదారులు పనులు చేసేందుకు ముందుకు రావడం లేదన్నారు. అనంతరం ఆరో వార్డు కౌన్సిలర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా అవసరాల మేరకు అన్ని వార్డుల్లో సమానంగా అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. వారపు సంత గేట్లు పన్ను వసూళ్లకు సంబంధించి సమగ్రమైన వివరణ ఇవ్వాలని అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.



కౌన్సిల్లో మాట్లాడుతున్న చైర్పర్సన్

# మండెం లక్ష్మీనరసింహ స్వామికి పూజలు



చిన్నమండెం మే 31 ప్రబాతవార్త:

మండలంలోని దేవగుడిపల్లి గ్రామం జల్లా వాండ్లపల్లి వద్ద మాండవ్య నది వడ్డున వెలసిన మహిమాన్వితుడు మండెం లక్ష్మీ నరసింహస్వామికి శనివారం ఉదయం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి అభిషేకం చేసి రంగురంగుల పుష్పాలతో అలంకరించారు.అర్చకులు స్వామికి నైవేద్యం సమర్పించి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వాసులే కాకుండా వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

# మిట్స్లో ఘనంగా పొగాకు రహిత దినోత్సవం

కురబలకోట, మే 31 ప్రభాతవార్త

మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ నందు ప్రపంచ పొగాకు రహిత దినోత్సవాన్ని యెన్.ఎస్.ఎస్. మరియు యెన్.సి.సి వారు నిర్వహించినారు. ఈ కార్యక్రమమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ పొగాకు వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి అవగాహన పెంచడం మరియు విద్యార్థులు, అధ్యాపకులు మరియు సమాజంలో పొగాకు రహిత జీవనశైలిని ప్రోత్సహించడం ముఖ్యమని ఆయన అన్నారు. ఆయన మాట్లాడుతూ జీవనశైలి ఎంపికలను తెలుసుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన అన్నారు. ఆరోగ్యకరమైన జీవనానికి రాయబారులుగా మారాలని మరియు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండేలా వారి సహచరులను మరియు కుటుంబ సభ్యులను ప్రభావితం చేయాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. యువత మార్పుకు మార్గదర్శకులు అని పొగాకు రహిత తరం ఆరోగ్యకరమైన జీవనానానికి నాంది అన్నారు. సిగరెట్ తాగడం, పొగాకు నమలడం, రెండు రూపాలు సమానంగా ప్రాణాంతకం అని, ఒకే తేడా ఏమిటంటే ధూమపానం ప్రభావాలు మొత్తం శరీరంపై త్వరగా కనిపిస్తాయిఅని, అయితే పొగలేని పొగాకు నోరు, గొంతు నుండి ప్రారంభించి శరీరాన్ని నెమ్మదిగా నాశనం చేస్తుంది అని అన్నారు. పొగాకు ఏ రూపంలో వినియోగించినా, అది గుండె, ఊపిరితిత్తులు మరియు శరీరంలోని ప్రతి కణాన్ని ప్రభావితం చేస్తుంది అని అన్నారు. దానిని వదిలివేయడమే ఉత్తమ పరిష్కారమని ఆయన అన్నారు. కార్యక్రమం లో యెన్.సి.సి లెఫ్టనెంట్ డాక్టర్ నవీన్ కుమార్, యెన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ రాజేష్ పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 77ను రద్దు చేయాలి

- ఎన్నికల హామీని నెరవేర్చాలి

- పీఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్రష కన్వీనర్ కన్నెలూరు శంకర్ డిమాండ్

జమ్మలమడుగు, మే 31, ప్రభాతవార్త:

పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తున్న జీవో నెంబరు 77ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం జమ్మలమడుగులోని ఆర్డీవో కార్యాలయంలో నందు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) నిజాంకు ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం(పీఆర్ఎస్వైఎఫ్) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పీఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం 2020 డిసెంబరులో ప్రైవేటు యూనివర్శిటీలు, పీజీ సెంటర్లు, ఇంజనీరింగ్ కళాశాలలు, ఎయిడెడ్ కళాశాలలో, పీజీ, ఎంబీఏ, ఎంసీఏ లాంటి టెక్నికల్ కోర్సులు చేసే వారికి ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వబోమని గత రాష్ట్ర ప్రభుత్వం చీకటి జీవో 77ను విడుదల చేయడం జరిగింది. దీని ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని వేల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థినీ విద్యార్తులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యూనివర్శిటీలలో పీజజీ కోర్సు చదివేందుకు సీటు రాకపోతే ప్రైవేటు యూనివర్శిటీలు, ఇంజనీరింగ్ కళాశాలలు, పీజీ సెంటర్లలో మేనేజ్మెంట్ కోటా కింద చేరాలంటే ప్రతి సంవత్సరానికి రూ.45వేలు చెల్లించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఆర్థిక పరిస్థితి లేకపోవడం వలన కొన్ని వేల మంది విద్యార్థినీ విద్యార్థులు పీజీ కోర్సులలో చేరకుండా వారి ఉన్నత ఉజ్వల భవిష్యత్తుకు ఆటంకం ఎదురవుతుందన్నారు. కావునా ఇచ్చిన హామీ పైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జీవో నెంబరు 77ను రద్దు చేసి పీజీ కోర్సులు చదువుకోవాలని ఉన్న ప్రతి విద్యార్థికి ఫీజు రీఎంబర్స్మెంట్, స్కాలర్షిప్లు మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధం అవుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఒరుగంటి నాగేంద్రబాబు పాల్గొన్నారు.



# ఆర్థిక నేరాలు ప్రత్యేకమైనవి

-సుప్రీం కోర్టు హెచ్చరిక

(తొలి దశలోనే హైకోర్టులు ఎఫ్ఐఆర్ల రద్దుపై జాగరూకత వహించాలి)

బద్వేలు లీగల్, మే 31 ప్రభాతవార్త:

ఆర్థిక నేరాలకు పాల్పడినట్లు ఆరోపింపబడిన కంపెనీ డైరెక్టరుపై నమోదైన ఎఫ్ఐఆర్ను రద్దు చేసేందుకు సుప్రీం కోర్టు నిరాకరిస్తూ కంపెనీ డైరెక్టర్లు కొన్ని డమ్మీ మరియు షెల్ కంపెనీలను స్థాపించి వాటితో ద్రవ్య లావాదేవీలు జరిపారని ఆధారాలు చూపినప్పటికీ హైకోర్టు వారిపై కేసును కొట్టివేయడాన్ని సుప్రీం కోర్టు తప్పుపట్టింది. న్యాయమూర్తులు బేలా యం.త్రివేది, ప్రసన్న, బి.వరాలే తో కూడిన ధర్మాసనం వాదికీ, ప్రతివాద సంస్థకూ మధ్య దీర్ఘకాలిక వ్యాపార లావాదేలు ఉన్నాయని, వివాదం పూర్తిగా సివిల్ లక్షణం ఉందన్న కారణంగా బకాయిలు చెల్లించకపోవడం కారణంగా ప్రతివాది డైరెక్టరుపై ఆర్థిక నేరాల కారణంగా తలెత్తిన క్రిమినల్ ప్రొసీడింగ్స్ను హైకోర్టు కొట్టివేయడాన్ని రద్దు చేస్తూ కురుక్షేత్ర విశ్వ విద్యాలయం ఎదిరి స్టేట్ ఆఫ్ హర్యాణ కేసు తీర్పును ఆధారంగా చేసుకుని ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది. హైకోర్టు ధర్యాప్తు ప్రారంభ దశలోనే ఎఫ్ఐఆర్ను రద్దు చేయకుండా ఉండవలసిందని అభిప్రాయపడింది. "నిందితులు పన్నిన నేరపూరిత కుట్ర గురించి కొన్ని ప్రాథమిక అంశాలను హైకోర్టు దృష్టికి తీసుకెళ్ళినపుడు సత్యాన్ని కనిపెట్టే ప్రక్రియలో ధర్యాప్తు సంస్థ క్షుణ్ణంగా ధర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని, సరైన విచారణ నిర్వహించడం ద్వారా మాత్రమే దీనిని తేల్చడానికి వీలవుతుందని సిఆర్పిసి సెక్షన్-482 క్రింద హైకోర్టులకు విస్తృతమైన అధికారాలు లభిస్తున్నాయని, చట్టబద్ధమైన ధర్యాప్తులను అణచివేసేందుకు వాటిని ఏకపక్షంగా ఉపయోగించరాదని కూడా కోర్టు పునరుద్ఘాటించింది. పార్టీలు తమ ప్రత్యర్థులను వేధించడానికి వారికి చెందిన ద్రవ్య లావాదేవీలను వెలికితీసే ధోరణి పెరుగుతోందనేది వాస్తవము, ప్రతి కేసులోనూ వాస్తవులను సరైన దృక్పథంతో పరిశీలించి ఆపై ధర్యాప్తు అవసరమా? లేక రద్దు చేయాల్సిన అవసరం వుందా? అనేది నిర్ణయించడం న్యాయస్థానం యొక్క కర్తవ్యము. ఎఫ్ఐఆర్ను రద్దు చేయాలని పిటీషనర్ హైకోర్టును ఆశ్రయించినపుడు ధర్యాప్తు ప్రాథమిక దశలో ఉందని, ఈ కోర్టులో ప్రస్తుత స్పెషల్ లీవ్ పిటీషన్ దాఖలు చేసిన తరువాత ఛార్జిషీటు దాఖలు చేసి ధర్యాప్తు ముగించారని తెలుస్తున్నది, ఆర్థిక నేరాలు ఒక ప్రత్యేక తరగతికి చెందినవి. వాటికి సంబంధించిన ఎఫ్ఐఆర్లను రద్దు చేసేటపుడు జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని కూడా ధర్మాసనం నొక్కి చెప్పింది. పర్బత్బాయ్ అహిర్ ఎదిరి స్టేట్ ఆఫ్ గుజరాత్ (2017(9) ఎస్సిసి-641) కేసును ఇక్కడ ప్రస్తావించడం సబబుగా ఉంటుందని, ఇందులో ఆర్థిక నేరాలు, ప్రైవేటు పార్టీలకు మధ్య అతీతమైనవని చెప్పబడడమేగాక ద్రవ్య లేదా ఆర్థిక నేరానికి పాల్పడిన కేసుల్లో హైకోర్టులు ఎఫ్ఐఆర్ను కొట్టివేయకుండా ఉండడమే సబబుగా ఉంటుందని ఆర్థిక నేరాలు ఇతర నేరాల కంటే భిన్నమైన ప్రాతిపదికపై నిలుస్తాయని ఒక ప్రత్యేక తరగతికి చెందినవని, వీటిని తేలికగా తీసుకుంటే ప్రజల నమ్మకం సడలి పోతుందని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ కేసులో సిఆర్పిసి సెక్షన్-482 క్రింద హైకోర్టు తన అధికార పరిధిని ఉపయోగించడం న్యాయబద్ధం కాదని, తదనుగుణంగా అప్పీళ్ళు అనుమతిస్తూ పైన తెలిపిన పరిశీలనలు ప్రాథమికమైనవి మాత్రమే ట్రయల్ కోర్టు ఈ తీర్పు ద్వారా ప్రభావితం కాకుండా చట్టబద్ధమైన రీతిలో ముందుకు సాగాలని కూడా ధర్మాసనం సుస్పష్టం చేసింది. (దినేష్ శర్మ ఎదిరి ఇఎంజిఇఇ కేబుల్స్ అండ్ కమ్యూనికేషన్ లిమిటెడ్ మరియు మరొకరు)

# వారపు సంతలో అక్రమ షెడ్ల జోరు

## పట్టించుకోని అధికారులు



షెడ్లు నిర్మించిన దృశ్యం

మదనపల్లి మే 31 ప్రభాతవార్త

పట్టణంలోని వారపు సంతలో రాత్రికి రాత్రే అక్రమంగా షెడ్లు నిర్మిస్తున్నారు. మున్సిపల్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో కొందరు వ్యాపారస్తులు సంతలో షెడ్లు ఇస్తాను సారం అక్రమంగా నిర్మిస్తున్నారు. షెడ్లు అక్రమ నిర్మాణాలపై బీవైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునీత్ కూడా ఇటీవల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. నిర్మించుకున్న షెడ్లకుకనీసం గేటు కూడా కట్టని వైనుమంటూ పలువురు ఆరోపిస్తున్నారు న్యాయం చేయాలని ఎమ్మెల్యే షాజహాన్ భాష మున్సిపల్ కమిషనర్ ప్రమీలకు విన్నవించారు వారపు సంతలో కొందరు వ్యాపారులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



బద్వేలు అర్బన్, మే 31, ప్రభాత వార్త:

నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మరియు టిడిపి బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జి రితేష్ రెడ్డి చేతుల మీదుగా శనివారం ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 10 మంది లబ్ధిదారులకు రూ.4,95,253 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం సహాయనిధి ద్వారా చికిత్స, వైద్య ఖర్చుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సాయంతో అనేక కుటుంబాలు ఉపశమనం పొందుతున్నాయని విజయమ్మ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు పొందిన వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి ద్వారా తమ కుటుంబాలలో వెలుగులు నింపిన ముఖ్యమంత్రి కి ఇం దుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయ కర్తలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉట్లోత్సవం

రామసముద్రం మే 31 ప్రభాతవార్త

మండలం మినికి గ్రామం లో వెలిసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగాణంలో శనివారం ఉట్లోత్సవం కనులు పండువగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ బట్టర్, ఆగమికులు త్రివిక్రమ్ ఉట్లోత్సవం నకు గ్రామ పెద్దలు గ్రామ స్తులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి ఉట్లోత్సవాన్ని ప్రారంభించారు. ఈ ఉట్ల తిరుణాళ్ళు తిలకించిడానికి చుట్టు పక్కల గ్రామాల నుండి కాక కర్ణాటక,తెలంగాణ తమిళనాడు భక్తులు ప్రజలు పాల్గొని ఉట్లోత్సవాన్ని తిలకించారు.ప్రముఖ రాజకీయ పార్టీ నాయకులు, అధికారులు స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు స్వామి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.మినికి గ్రామస్తులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ మహోత్సవం తిలకించడానికి వచ్చిన భక్తులకు గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్న దానం నిర్వహించారు.

